నమస్తే తెలంగాణ

# కరీంనగర్

5 | కరీంనగర్, బుధవారం 14 మే 2025 | KARIMNAGAR


## పారమిత సత్తా




కమాన్‌చౌరస్తా, మే 13 : సీబీఎస్‌ఈ పదో తరగతి వార్షిక ఫలితాల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పారమిత హెరిటేజ్ పాఠశాల, పారమిత వరల్డ్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఈ ప్రసాద రావు హర్షం వ్యక్తం చేశారు. 500 మార్కులకు గానూ ఆకుల శ్రీరామ చంద్ర 488 మార్కులు, రూపనిగమ, మనోజ్ఞ 487, స్ఫూర్తి 481, బీ వర్షిణి 480 మార్కులు సాధించారని చెప్పారు. 62 మంది విద్యార్థులు 90 శాతం పైన మార్కులు పొందారని, 80 నుంచి 100 శాతం సాధించిన విద్యార్థులు 160 మంది ఉన్నారని, వంద శాతం ఉత్తీర్ణత నమోదైందని చెప్పారు. పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఇక్కడ డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేశ్, ప్రాచీ, వినోదరావు, వీయూఎం ప్రసాద్, టీఎస్వీ రమణ, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీకర్, గోపికృష్ణ సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేజీఆర్, శ్రీచైతన్య ప్రభంజనం




జగిత్యాల, మే 13: సీబీఎస్‌ఈ పదో తరగతి ఫలితాల్లో జగిత్యాల జిల్లా ప్రముఖ విద్యాసంస్థలైన జగిత్యాలలోని కేజీఆర్, జాబితాపూర్‌లోని శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అనుమల్ల పృధ్వీక 481, అక్కినపెల్లి ఆకాశ్ 467, క్యాతం గౌతంరెడ్డి 461, ఆడిదెల శివాణి 458, జువ్వాజీ దివ్యశ్రీ 451, సైనవేని హారిక 446, ఎముల గాయత్రి 444, నక్క అభిషేక్ 440, ఎలిగేటి శ్రీనిధి 440, నవ్య భానుశ్రీ 439, చేత్పెల్లి తరిణి 439 మార్కులు సాధించారు. ఈ ఏడాది జాబితాపూర్ బ్రాంచ్‌లో ఉన్న మొత్తం 144మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడంతోనే ఈ విజయం సాధ్యమైందని కరస్పాండెంట్ గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. విజయోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీ పూర్ణ చందర్, ఏ సనత్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




విద్యార్థులతో సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల చైర్మన్ ఫాతిమారెడ్డి

## సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ ప్రతిభ

కొత్తపల్లి, మే 13 : సీబీఎస్‌ఈ ఫలితాల్లో కొత్తపల్లిలో సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ఆ విద్యా సంస్థల చైర్మన్ ఫాతిమారెడ్డి తెలిపారు. అర్హాన్ (486), నేహశ్రీ (477), హన్సిక్ (475) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచినట్టు వివరించారు. తెలుగులో యమున 100 మార్కులు, అర్హాన్ సైన్స్‌లో 100 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.



వర్షకొండ కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకంట్ల

## కొనుగోళ్లలో జాప్యమెందుకు?

- రోజులు గడుస్తున్నా కాంటా పెట్టరా..?
- వర్షకొండలో అధికారులపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆగ్రహం

ఇబ్రహీంపట్నం, మే 13: 'సెంటర్‌కు ధాన్యం వచ్చి రోజులు గడుస్తున్నా కొనుగోలులో జాప్యం ఎందుకు చేస్తున్నరు? కాంటా ఎప్పుడు పెడుతరు?' అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యాన్ని వెనువెంటే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా జరుగుతుందని ప్రభుత్వం గొప్పలు చెప్పడం తప్పా ఎక్కడ సమర్థవంతంగా సేకరణ చేయడం లేదని దుయ్యబట్టారు. అకాల వర్షాలు, ఈదురుగాలులతో ధాన్యాన్ని కాపాడుకోలేక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. కొనుగోళ్లను వేగవంతం చేయాలని, తడిసిన ధాన్యాన్ని కొనాలని జిల్లా డీసీవో మనోజ్‌కు సూచించారు. ఎమ్మెల్యే వెంట మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దశరథ్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నేమూరి సత్యనారాయణ, నాయకులు చిన్నారెడ్డి తౌకల శేఖర్, తుక్కారాం, చిన్నరాజన్న, శేఖర్, రైతులు ఉన్నారు.

## ఎస్‌యూలో లా డిగ్రీకి గ్రీన్‌సిగ్నల్

- ఆమోదం తెలిపిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా
- ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్




కమాన్‌చౌరస్తా, మే 13 : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన విశ్వవిద్యాలయంలో మూడేళ్ల బ్యాచిలర్ ఆఫ్ లా డిగ్రీ (న్యాయ కళాశాల)కి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఈ మేరకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి ఆమోదం లభించింది. ఈ విషయాన్ని ఎస్‌యూ ఉపకులపతి ఆచార్య యు ఉమేశ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26 అకాడమిక్ ఇయర్ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు. కొత్త కోర్సుల మౌలిక ఏర్పాటులో విశ్వవిద్యాలయం ముందుకు సాగుతుందన్నారు. దీనికి తోడ్పాటు అందించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కేంద్ర చట్ట, న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఆయకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

## సీబీఎస్‌ఈ ఫలితాల్లో అల్ఫోర్స్ హవా

కమాన్‌చౌరస్తా, మే 13: సీబీఎస్‌ఈ ఫలితాల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపారని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లాకేంద్రంలోని అల్ఫోర్స్ టైనిటాన్స్ ప్రాంగణంలో విద్యార్థులను ఆయన అభినందించి, మాట్లాడారు. పదో తరగతి, 12వ తరగతి ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు రావడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ప్రకటించిన అన్ని పోటీ పరీక్షల ఫలితాల్లో అల్ఫోర్స్ ఉత్తమ స్థానంలో ఉన్నదని చెప్పారు. ఆరంభం నాటి నుంచి ఘన విజయాల పరంపరను కొనసాగిస్తూ రాష్ట్ర విద్యారంగానికి దిక్సూచిగా నిలుస్తున్నదని హర్షం వ్యక్తం చేశారు. పదో తరగతి ఫలితాల్లో 500 మార్కులకు గానూ మహమ్మద్ షాజ్నెన్ తబాసుమ్ జాతీయ స్థాయిలో 99.4శాతంతో 497మార్కులు సాధించడమే కాకుండా జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఎం సుచీత్‌రెడ్డి 493, జే సుప్రభ 492, ఆర్ వేదిక, టీ హర్షిణి 491, డీ హర్షిత్ 489, బీ ఆక్రుతి, సీహెచ్ అనీష్‌కుమార్, రయానుద్దీన్ 488, ఏ నక్షత్ర, పీ శ్రీవర్షిత, కే నక్షత్రరెడ్డి 486, ఎస్ శాలినీ, అబ్దుల్ రఫీ 484, డీ వివేక్ 483, టీ హర్షవర్ధన్, ఈ ప్రణీత్‌రెడ్డి 482, ఆర్య, కే విస్వజరెడ్డి 481, రమేసా ఫాతిమా, టీ అభిరామ్‌రెడ్డి 480 మార్కులు సాధించి ముందంజలో నిలువడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకున్నారని ధీమా వ్యక్తం చేశారు.




విద్యార్థిని సంజీతరెడ్డిని అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి దంపతులు

### 12వ తరగతి ఫలితాల్లో..

12వ తరగతి ఫలితాల్లో వీ సంజీతరెడ్డి 96.4శాతంతో 482, ఎన్ అనిరుధ్‌సాయి 482, వీ శశాంక్ రెడ్డి 478, జే వమీకా 473, జే వమీకా 473, వీ శశాంక్ రెడ్డి 478, ఈ మ్రునాలిని 473, అబ్దుల్‌హాక్ 461, టీ సాయి 461, డీ శ్రీహాన్ కౌశిక్ 460, ఎన్ మైత్రేయి 456మార్కులు సాధించి అత్యుత్తమ స్థానంలో నిలువడమే కాకుండా, జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మా ర్కులు కైవసం చేసుకున్నారన్నారు. స్ఫూర్తిదాయకంగా విద్యార్థులు పదో తరగతిలో అత్యధిక సంఖ్యలో 90 శాతం మార్కులు సాధించారని, 12వ తరగతి ఫలితాల్లో 13మంది విద్యార్థులు 90శాతం మార్కులు సాధించడం చారిత్రాత్మక విజయమని కొనియాడారు. ఘన విజయాల పరంపర కొనసాగింపునకు కృషి చేసిన ఉపాధ్యాయులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.








